# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 4 - జులై - 2025 : పేజీలు 8


## హెచ్ఎల్సి కెనాల్ ఆధునీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



- ఈ నెల పదో తేదీ లోపు కాలువ పనులు పూర్తి కావాలి
- నీటిపారుదల అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించిన కాలవ

**రాయదుర్గం జూలై 3 మనం న్యూస్ :** ఈనెల పది లోపు హెచ్.ఎల్.సి ఆధునీకరణ పనులన్నీ పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. కాలువకు పదవ తేదీ నుంచి నీటిని

మిగతా 2లో

## విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు

- వైద్య సేవలు మెరుగు పరచాలి
- రోగుల సేవలకు తగ్గట్టు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్
- వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష



**అనంతపురం , కలెక్టరేట్ జులై 3 మనం న్యూస్ :**
వైద్య ఆరోగ్యశాఖలో సేవల్ని మరింతగా మెరుగుపరచడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని , వైద్యులు, ప్రభుత్వం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల సేవలకు తగ్గట్టు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ .వినోద్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వివిధ అనుబంధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల పట్ల జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టిన పెండింగ్ పనులనునిర్ణీతగడువులోగా పూర్తి చేయాలని సంబంధితశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇకపై ప్రతి నెల మొదటి గురువారం రోజున సమీక్ష సమావేశం

మిగతా 2లో

# బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి భవనంలో బోగస్ 'దీక్ష' కళాశాల

*అనంతపురం జిల్లా కేంద్రంలో ఎటువంటి అనుమతులు లేకుండా జూనియర్ కళాశాల నిర్వహిస్తుండడం ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారుల అలసత్వానికి అద్దం పడుతోంది. కళాశాల నిర్వహిస్తున్న భవనం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త శైలజనాథ్ కు ప్రధాన అనుచరుడిగా చలామణి అవుతున్న బండ్లపల్లి ప్రతాప్ రెడ్డిది కావడం విశేషం. టీవీ టవర్స్ సమీపంలోని దీక్ష జూనియర్ కళాశాల పేరుతో ఉన్న ఈ బోగస్ కాలేజీని నిర్వహిస్తున్న సురేందర్ రెడ్డి బండ్లపల్లి ప్రతాపరెడ్డికి సమీప బంధువు కావడం గమనార్హం.*




- ప్రతాప్ రెడ్డి సమీప బంధువుగా ప్రచారం చేసుకుంటున్న జూనియర్ కళాశాల నిర్వాహకుడు సురేందర్ రెడ్డి
- అనంతపురంలో అనుమతులు లేకుండా జూనియర్ కళాశాల నిర్వహణ
- ఇంటర్మీడియట్ విద్యా మండలి పర్యవేక్షణ లోపాన్ని ఎత్తిచూపుతున్న అక్రమార్కుల విచ్చలవిడి దోపిడీ

**అనంతపురం జులై 3 మనం న్యూస్ :**
అనంతపురం జిల్లా కేంద్రంలో టీవీ టవర్కు సమీపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా సురేందర్ రెడ్డి అనే వ్యక్తి దీక్ష జూనియర్ కళాశాలను నిర్వహిస్తున్నాడు. ఈ కళాశాలకు ఇంటర్మీడియట్ బోర్డు నుంచి ఇప్పటివరకు ఎటువంటి అనుమతులు లేవు. అనుమతులు లేకపోయినా కూడా కళాశాల భవనంపై ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా కేటాయించే నంబర్లను రాయించి సురేందర్ రెడ్డి విద్యార్థులను దోచుకుంటున్నాడు. కళాశాల పైన రాయించిన కోడ్ నెంబర్లు ప్రభుత్వ పరిశీలించగా వేరే కాలేజీలకి చెందినవిగా ఆర్ఐవో కార్యాలయం ప్రకటించింది. న్యూ నెంబర్ గా కళాశాల భవనంపై రాసిన నంబర్ 25139 అనంతపురం ఆర్ ఐ ఓ కార్యాలయం రికార్డుల్లో లేకపోవడం విశేషం. ఓల్డ్ నెంబర్ గా రాసుకున్న మరొక నెంబర్ వేరే కళాశాలకు సంబంధించినది. ప్రధాన రహదారిలో

మిగతా 2లో

# తొలి అడుగు వేసిన రోజున గ్రామాల్లో పండుగ వాతావరణంలో సాగుతోంది



కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో శెట్టూరు మండలం అయ్యగార్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ అంభికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు ఎంపీటీసీలు లింగప్ప ఓబయ్య క్లస్టర్ ఇంచార్జ్ మురళి టీడీపీ సీనియర్ నాయకులు గ్రామ టీడీపీ నాయకులు గ్రామస్థులతో కలసి పాల్గొన్నారు.

- ఈ నెల 5న బీటీపీ ప్రాజెక్ట్ పనులు పునఃప్రారంభం చేస్తున్నాం
- సుపరిపాలనలో తొలి అడుగులో ప్రజలకు చేసిన మేలు ప్రతి ఒక్కరికి తెలియజేస్తాం
- ఎంపీ అంబికా,ఎమ్మెల్యే సురేంద్రబాబుకి అడుగడుగునా ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు,టీడీపీ నాయకులు
- సూపర్ సిక్స్ పథకాలు ఏడాదిలోనే అమలు చేస్తాం
- సంక్షోభం నుంచి సంక్షేమం వైపుకు అభివృద్ధి

**కళ్యాణదుర్గం జులై 3 మనంన్యూస్ :**
ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలుప్రారంభమైన రోజున తల్లికివందనం పేరుతో ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికి వారి తల్లులల ఖాతాలకు జామచేశారు అంటే ప్రజలకు మంచి చేయాలనే చిత్త శుద్ధి మా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడి కే ఉందన్నారు దీంతో పాటు మహిళలకు ఉచిత బస్సును కూడా వచ్చే నెల ఆగష్టులో ప్రారంభిస్తున్నారని

మిగతా 2లో



## 'మెటాఫోర్స్' పేరుతో భారీ మోసం



- అనంతపురం జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఆశ చూపి కోట్ల దోచుకున్న ఒక వ్యాపారి
- ఆ వ్యాపారికి సహకరించిన మరో ఇద్దరు
- మరొక కథనంలో వ్యాపారి, అతనికి సహకరించిన ఇద్దరు నాయకుల వివరాలు

**అనంతపురం జులై 3 మనం న్యూస్ :**
అనంతపురం జిల్లాలో ఆన్లైన్ మోసాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. తక్కువ కాలంలోనే తమకు ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశపడి అవగాహన లేక చాలా మంది మోసపోతున్నారు. మోసపోయిన వారిలో ఉద్యోగులు, విద్యావంతులు ఉండడం విశేషం. జిల్లా కేంద్రానికి చెందిన ఒక వ్యాపారి ఈ విధంగా మెటాఫోర్స్ పేరిట కోట్ల రూపాయలు దోపిడీ చేశాడు. ఆ వ్యాపారి హంగామాను నమ్మి డబ్బులు కట్టిన బాధితులు

మిగతా 2లో

## ముదిగుబ్బలో దారుణ హత్య

- తల మొండెం వేరు చేసిన నిందితులు
- మూడు రోజులు తర్వాత వెలుగులోంకి

**ముదిగుబ్బ జూన్ 3 మనం న్యూస్ :**
ముదిగుబ్బలో దారుణ హత్య జరిగింది. తల మొండెం వేరు చేశారు. యాత్ర మూడు రోజుల కిందట జరిగినట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. హంతకులు అతికిరాతంగా నరికి చంపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనకు సంబంధించిన

మిగతా 2లో




# బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి భవనంలో బోగస్ ‘దీక్ష’ కళాశాల

ఏర్పాటు చేసిన బోర్డులో ఉన్న నెంబర్ కూడా ఇంకొక కళాశాలకు చెందినదిగా ఆర్ఐఓ కార్యాలయం రికార్డులు తెలుపుతున్నాయి. అనంతపురం జిల్లాలో ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఆడిందాట పాడింది పాట అన్న చందంగా తయారయింది. కొన్ని కాలేజీలు గుర్తింపు పొందిన ప్రాంతంలో కాకుండా మరొక చోట నిర్వహిస్తున్నారు. ఇటువంటి కళాశాలలపై కూడా ప్రతిరోజు ఒక కళాశాలపై ప్రత్యేక కథనం పాఠకులకు అందించనున్నాం.

# ‘మెటాఫోర్స్’ పేరుతో భారీ మోసం

నష్టపోవడం తప్ప వేరే మార్గం లేకపోయింది. ఈ విషయంపై మనం బృందం ఆ వ్యక్తి దగ్గరకు వెళ్లి వివరణ అడగగా తాను మాత్రం మెటా ఫోర్స్ లో పెట్టుబడి పెట్టానని అన్నాడు. తనతో పాటు పెట్టుబడి పెట్టిన వ్యక్తుల పేర్లు చెప్పడానికి ఇష్టపడలేదు. జిల్లాలో మెటా ఫోర్స్లో కీలకంగా ఉన్న ఆ వ్యాపారి ఎవరు, అతని వద్ద ఉన్న నాయకుల పేరేమిటి మరొక కథనంలో పూర్తి వివరాలను పాఠకులకు అందించే ప్రయత్నం చేస్తాం.



**వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి : బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం..**

అమాయకులను నమ్మించి కోట్లు రూపాయలు దోచుకున్న అనంతపురంలోని వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం డిమాండ్ చేశారు. మెటా ఫోర్స్ పేరుతో కోట్ల రూపా యలు దోపిడీ చేసిన ఆ వ్యాపారి బండారం బయటపడటంతో గురువారందుకాణంమూసివేశాడనిగద్దల నాగభూషణం ఆరోపించాడు. సైబర్ నేరగాళ్లనుమించిపోయినమెటాఫోర్స్ పేరిట మోసాలకు పాల్పడిన ఈ తిమిం గలంవాస్తవాలన్నింటినిబయటపెడతామనిగద్దలనాగభూషణం తెలిపారు.

# ముదిగుబ్బలో దారుణ హత్య



వివరాలు ఇలా ఉన్నాయి. తనకల్లు మండలం ఎర్రగుంటపల్లిగ్రామానికి చెందిన విశ్వనాథ్(42) ఒడిసి మండలం గాజుగుంటపల్లి గ్రామంలో వివాహంచేసుకున్నారు. ఈయన వ్యవసాయంతో జీవనం సాగించేవారు. ఈ నేపథ్యంలో కదిరిలోని శివాలయం వీధిలో నివాసం ఉన్న విశ్వనాథ్ కదిరి సమీపంలోని వ్యవసాయ పొలాన్ని గుత్తకు తీసుకున్నారు. అందులో వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే గత మూడు రోజుల కిందట మంగళవారం తనకు ఎవరో ఫోన్ చేశారని అర్జెంటుగా బయటకి వెళ్తున్నాను అని తన ద్విచక్ర వాహనంపై భార్యకు చెప్పి వెళ్లారు. అప్పటినుండి తిరిగి ఇంటికి రాలేదు. అయితే ముదిగుబ్బకు కిలోమీటర్ల దూరంలోని కొత్త బైపాస్ రోడ్డు నందు శవమై కనిపించాడు. పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల్లో అతని మృతదేహం లభ్యమయింది. తలమొండెంవేరుచేసి ఉండడంతో గుర్తు తెలియని హంతకులు విశ్వనాథం హత్య చేసారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ విషయాన్ని వారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ముందుకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పుట్టపర్తి నుండి పోలీస్ జాగిలాలను రప్పించి పలుచోట్ల గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందుకున్న మృతిని భార్య, బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సోమరాజుల కొండ పై నేడు అక్క దేవతల పరుష

**ఓడి చెరువు, జులై 03 మనంన్యూస్:** ఓడి చెరువు మండలం గౌనిపల్లి గ్రామంలో వెలిసిన సోమరాజుల కొండ అక్కదేవతలకు నేడు పరుస గెలవగంప కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు పూజారి పెద్ద నారాయణప్ప సుధాకర్ గురువారం తెలిపారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే ఈ అక్కదేవతల పరుష కార్యక్రమంలో ఉదయం అక్కదేవతలకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు మధ్యాహ్నం అనపకొండ గిరి గిల పూజ కలశ పూజ నిర్వహించి అనంతరం చిన్నారులకు అక్కదేవతల ప్రతిరూపంలో ఒళ్ళు నింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించునున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి రాత్రికి భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వరుస కార్యక్రమాన్ని తిలకించి అక్కదేవతల ఆశీస్సులు పొందాలని ఆలయ పూజారులు పిలుపునిచ్చారు.

# విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు

నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికితెలియజేస్తేవాటిపరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రధాన కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రులలో వైద్యులుమరియుపారామెడికల్ సిబ్బందిఅందు బాటులో విధంగా చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రస్తుత సమయంలో సీజనల్ వ్యాధులు అయిన కీటక జనిత వ్యాధులపై ప్రజలను గ్రామస్థాయి నుండి అప్రమత్తం చేసే విధంగా అవగాహన కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వానికి చెడ్డపేరుతెచ్చేలాఉండకూడదని సూచించారు. రానున్న రోజుల్లో తానే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆసుపత్రుల పనితీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. రోగులకు వైద్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగు తున్న ఆసుపత్రుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో కూడా అవసరమైన మేరకు సదుపా యాలు వసతులు తదితర అంశాలపై దృష్టిని సారించాలన్నారు. వైద్య వృత్తిని ఒక గొప్ప వృత్తిగా భావించిమానవ తాదృక్పథంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను అర్హులందరూ లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్యులుతమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ వైద్య చికిత్సలు అందించాలని నిర్లక్ష్యం అజాగ్రత్త లేదా నిర్లక్ష్య వైఖరి కారణంగా రోగులకు ఎలాంటిహానికలిగించవద్దనికలెక్టర్ సూచించారు. ఇటీవల తాను క్షేత్రస్థాయిలో ప్రభుత్వఆసుపత్రులను తనిఖీ చేసినప్పుడు అక్కడ ఉన్న వైద్యసేవలు, పరిసరాల వాతావరణం సరిగా లేదని పేర్కొంటూ ఒక దశలో కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. సి. హెచ్. సి మరియు ఏరియా ఆసుపత్రులలో కూడా వైద్య సేవలను అన్ని విధాల పటిష్టం చేయవలసిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు పర్యటిస్తూ క్రింది స్థాయి ఉద్యోగ, సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవల కొరకు ఇతర అభివృద్ధికి సంబంధించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని అమలు చేయాలన్నారు. అనంతరం వివిధ ప్రాంతాలలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, బడ్జెట్ మంజూరు, పెండింగ్ పనులకు కారణాలు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. రాయదుర్గం ,తాడిపత్రి ఏరియా హాస్పిటల్ ను అక్టోబర్ మాసంలోగా అలాగే కొన కొండ్ల ఆగస్టు మాసం ఆఖరిలోగా పూర్తి చేయాలని ఏపీ ఎంఎస్ఐ డిసి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రానున్న సమావేశానికి ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ బిదేవి, డిసిహెచ్ఎస్ ఇన్చార్జ్ డా. డేవిడ్ , ఏపీఎంఎస్ఐడిసిఈఈశ్రీనివాసనాయుడు,మెడికల్కాలేజ్ప్రిన్సిపాల్ డా. షారోన్ సోనియా, వైస్ ప్రిన్సిపల్ డా. శంకర్ నాయక్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా. ఆత్మారాంప్రోగ్రాం ఆఫీసర్లు, డా. నారాయణ స్వామి, డా. శ్రీనివాసరెడ్డి, డా. విష్ణుమూర్తి, మలేరియా శాఖ అధికారి డా. ఓబులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎల్సి కెనాల్ ఆధునీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విడుదల చేయాలని కర్ణాటక అధికారులు తుంగభద్ర బోర్డును కోరారన్నారు. కర్ణాటక అధికారుల విన్నపం మేరకు కాలువకు వీటిని విడుదల చేయనున్ననందున ఈలోపు పనులన్నీ పూర్తి చేసి నీటి పంపిణీకి ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. హెచ్ ఎల్ సి మరమ్మతు పనులను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైకాపా పాలనలో తుంగభద్ర ఎగువ కాలువ దుస్థితి దయనీయంగా మారిందన్నారు. పాలకుల నిర్లక్ష్యానికి జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. వైకాపా నేతలు జిల్లా భవిష్యత్తును దారుణంగా దెబ్బతీశారన్నారు. కాలువ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో సైతం ఎటువంటి మలమ్మతులు చేపట్టలేదు అన్నారు. ఐదేళ్ల పాలనలో కనీసం గంపెడు మట్టి ఎత్తిపోయే లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాలువ స్థితిగతులపై అధ్యయనం చేశామన్నారు. కాలువ బలహీనపడ్డ ప్రాంతాలను గుర్తించి యుద్ధ ప్రతిపాదికన పనులు చేయించడానికి కోటి రూపాయలు మంజూరు చేశామన్నారు. దాంతో గత సీజన్లో నీటి పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాలేదన్నారు. కాలువ గట్టు, బలహీనపడ్డ ప్రాంతాలను పరిశీలించి సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. జిల్లా పట్ల ఆయనకున్న ప్రత్యేక అభిమానం, రైతుల పట్ల ఉన్న మమకారంతో వెంటనే రూ. 35 కోట్లు మంజూరు చేశారన్నారు. జిల్లా పట్ల ఆయనకున్న ప్రత్యేక అభిమానాన్ని జరుగుతున్న పనులే ప్రత్యక్ష నిదర్శనమని గుర్తు చేశారు. ముఖ్యంగా కనేకల్లు ప్రాంతాల్లో జరుగుతున్న పనుల విధానం చూస్తే రాయదుర్గ ప్రాంతానికి మంచి రోజులు వచ్చాయన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి జిల్లా వ్యాప్తంగా వెళ్లాల్సిన సాగునీటికి ఎటువంటి అంతరాయం కలగకుండా మార్గం సుగుమమావుతోదన్నారు. చంద్రబాబు ఆశీస్సులు, జిల్లాకు చెందిన రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక చొరవతో పనులు వేగవంతం అవుతున్నాయన్నారు. జిల్లా రైతాంగం ఆ ముగ్గురికి ఎప్పటికీ రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, ఉప్పర ఆనందరాజు, ఆది, సుదర్శన్, వన్నా రెడ్డి, బిటి రమేష్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# తొలి అడుగు వేసిన రోజున గ్రామాల్లో పండుగ వాతావరణంలో సాగుతోంది

ఇప్పటికే ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తున్నారని ఇదే నెలలో రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించి ప్రతి రైతు ఖాతాలకు జమ చేస్తారన్నారు ఇక పక్క రాష్ట్రంలో గత ఐదేళ్లలో ప్రతి గ్రామానికి తాగునీరు ఇంటింటికి కుళాయి పథకానికి లక్ష కోట్లు ఖర్చు చేశారు అంటే ఇక్కడ జగన్ ప్రభుత్వం మాత్రం జలజీవన్ మిషన్ పథకాన్ని నిర్వీర్యం చేశారని తిరిగి మన ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంను జలజీవన్ మిషన్ తిరిగి ఇవ్వాలని కోరగా కొన్ని గ్రామాలకు 9 వేల కోట్లు ఇచ్చారని అందులో మన నియోజకవర్గం లేదని ఎంపీ ఈ విషయాన్ని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి మన ప్రాంతానికి జలజీవన్ మిషన్ పథకం ఇవ్వాలని కోరాలని తెలిపారు పీఎమ్ సూర్య ఘర్ పథకాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా ఇస్తారని ప్రతిఒక్కరు దరఖాస్తూ చేసుకోవాలన్నారు మన ప్రాంత జీవనాడి అయిన బీటీపీ పనులను ఈ నెల 5న తిరిగి పునఃప్రారంభం చేస్తున్నామని ఇక శ్రీరామిరెడ్డి నీళ్లు ఒకటి రెండు రోజుల్లో అన్ని గ్రామాలకు అందుతాయి గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఉషాశ్రీ ఇక్కడ ఉన్న వనరులను పూర్తిగా దోచేసి ఇక్కడి నుంచి పలాయనం చిత్తగించింది ఆమెకు బయపడి ఎంపీగా ఉన్న రంగయ్య కళ్యాణదుర్గం ప్రాంతంలో తిరగడానికి కూడా బయపడి రాలేదు నేడు ఆర్డీటీ పేరు చెప్పి పాదయాత్ర చేశారు అంటే కేవలం ఆయన ఉనికి కోసం మాత్రమే ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ విషయంలో యువనాయకులు మంత్రి నారా లోకేష్ అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారని కేవలం ఒక్క ఆర్డీటీకే ఇలాంటి చారిటి ట్రస్టులు అన్నింటికీ ఇబ్బందిగా ఉంది ఇంకా కొందరు ఎదో క్యూ ఆర్ కోడ్ అంటూ గ్రామాల్లోకి వస్తున్నారని వారికి అక్రమాలు చేయడం స్కాములు చేయడమే తెలుసని మరి క్యూ ఆర్ కోడ్ అని మీ అకౌంట్లలో డబ్బులు కొట్టేస్తారు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు అనంతరం రైతులకు వ్యవసాయ శాఖ వారు ఉచితంగా ప్రత్యమ్నాయ పంట కంది విత్తనాలను ఎంపీ ఎమ్మెల్యేలు రైతులకు అందజేశారు అనంతరం గ్రామంలో పలు సమస్యలపై వచ్చిన వినతిపత్రాలను సంబంధిత శాఖ అధికారులకు తెలిపి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఎంపీ అంబికా మాట్లాడుతూ రాష్ట్రం గత ఐదేళ్లు సంక్షోభంలో కూరుకుపోయిందని దాన్ని ఏడాదిలోనే సంక్షేమం వైపు కుటమి ప్రభుత్వం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చారని అన్నారు అలాగే మహిళలు ఆర్థికంగా ఎదగాలని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారు అలాగే మహిళలు కట్టెలపొయ్యిలతో ఇబ్బంది పడకూడదనే గ్యాస్ లు అందించారు నేడు అది భారం కాకూడదనే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించి ఆదుకుంటున్నారని పేర్కొన్నారు మన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పు తీసుకువచ్చి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు



# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు చంద్రబాబుకు

▪ శవ రాజకీయాలు చేయడం జగన్ నైజం ▪ ఎన్నికలకు నాలుగేళ్లు సమయం ఉన్న విస్తృతంగా ప్రజల్లోకి ▪ మంత్రి సవితమ్మ



**సోమందేపల్లి టౌన్ జూలై 3 మనం న్యూస్ :** అభివృద్ధి సంక్షేమం తమ అధినేత చంద్రబాబు నైజం అని ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అందులో భాగమేనని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మా రుతి నగర్ లో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ ఏడాది పాలన ఏ విధంగా ఉందో ప్రజలను అడిగి స్వ యంగా తెలుసుకున్నారు.వారితో మాటల సంద ర్భంగా మంత్రి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయా,లేకపోతే అవి రాకపోవడానికి కారాణాలు తెలుసుకుని వెంటనే వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలు ముఖ్యంగా మహిళలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాదికి మూడు సిలిండర్లు ఇప్పటికి అందలేదని కొందరు పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోక కాలనీలలో తీష్ట వేసిన సమస్యలను మంత్రి దృష్టికి ఏకరు పెట్టారు. కొంతమంది గత ప్రభుత్వ పాలనలో నెలలో తమ అకౌంట్లోకి డబ్బులు పడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుత ప్రభుత్వ పనితీరు కూడా బాగుందని కొంతమంది మహిళలు కితాబిచ్చారు. కొంతమంది అయితే ఎప్పటికప్పుడు తమ సమస్యలు తీర్చేలా ప్రజా ప్రతినిధులు పనిచేసేలా చూడాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన పట్ల ఆనందంగా ఉన్నామని, మరింత అభివృద్ధిని కోరుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి ఇప్పటిలో ఎన్నికలు లేకున్న కూడాప్రజల్లోకి రావాల్సిన అవసరం లేకున్న మా నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పరిపాలనపట్ల ప్రజల మనోభావాలు, వారి అభిప్రాయాలు తెలుసుకోవాలి అని ఆదేశించడంతో ప్రజల్లోకి రావడం జరిగిందన్నారు.గతంలో వైసిపి అధికారంలోకి రాగానే ప్రజలను గాలికి వదిలేసారని,గాల్లోనే తిరిగారని,మ్యానిఫెస్టో రీకాలింగ్ పేరునా ఊరు ఊరు తిరిగి వారి ఉనికి చాటుకోవడానికి జగన్ ప్రయత్నించడం సూచ శోచని యమన్నారు. శవ రాజకీయాలు చేయడం జగన్ కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు వైసీపీ పాలనలో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థలను గాడిన పెట్టి రాష్టాన్ని ఏడాదిలోనే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు



పాలన కొన సాగిస్తున్నారు అన్నారు.ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయడానికి శక్తివంతం లేకుండా ప్రయత్నిస్తున్నామన్నారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ చేసిన ఒకే ఒక్క పని ప్రజలను మోసం చేయడం అన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ పురం టిడిపి పార్లమెంటు కార్యవర్గ సభ్యులు నీరుగంటి చంద్రశేఖర్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేశులు, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, మాజీ కన్వీనర్ సిద్ధి లింగప్ప, నాయకులు, చల్లపల్లి మాజీ సర్పంచ్ రామకృష్ణ, సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసి క్రిష్టప్ప, నాయకులు పందిపర్తి శ్రీనివాస్ రెడ్డి, బోర్ అనిల్, మాజీ ఎంపిటిసి ప్రభాకర్, డి ఆర్ సోము, మాజీ ఎంపిటిసి బాబయ్య, స్టోర్ డీలర్ మురళి, పెద కోడిపల్లి నరసింహమూర్తి, బియ్యం మూర్తి, పెదకోడిపల్లి నాగప్ప, ఆకుల అనిల్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎంపి పార్థసారధి



**హిందూపురం రూరల్ జూలై 3 మనంన్యూస్** : స్థానిక నియోజకవర్గం హిందూపురం రూరల్ మండలం బాలంపల్లి పంచాయతీ హెడ్ క్వార్టర్ నందు రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి గురువారము పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులు అంజిన రెడ్డి, రాము, రామచంద్ర , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మడకశిర నియోజకవర్గం మడకశిర రూరల్ మండలం చందక చర్ల గ్రామంలోని రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలోనూ ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో సమావేశంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కె పార్థసారథి మాట్లా డుతూ సూపర్ సిక్స్ అమలు చేస్తున్న విధివిధానాల గురించి వివరించారు

# కుందుర్పిలో పర్యటించిన గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పీడీ ఎం శైలజ

**కుందుర్పి,జూలై 03,మనం న్యూస్:** ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలలో ప్రవేశపెట్టిన పక్క గృహ నిర్మాణం పథకాలల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల ఇళ్లు నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయిన కారణంగా జిల్లా గృహ నిర్మాణ శాఖ డైరెక్టర్ పీడీ ఎం శైలజ గురువారం మండలంలో పర్యటించారు. ఈ లబ్ధిదారులు కట్టకుండా నిలిచిపోయిన ఇళ్లను పరిశీలించారు. నిలిచిపోయిన ఇళ్లలో ఎస్సీలకు,బీసీలకు 50,000 ఎస్టీలకు 75,000 అదనంగా ప్రభుత్వం సాయం అందిస్తుంది. లబ్ధిదారులు వినియోగించుకొని ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మి శంకర్,యు ఆర్‌డి బాలాజీ ఎ ఈ మారుతి తదితరులు పాల్గొన్నారు.




# బళ్ళారి సంపూర్ణ అభివృద్ధికి కృషి చేస్తా

సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి వెల్లడి

**బళ్ళారి, జూలై 03, మనం ప్రతినిధి:** తనపై ఎంతో విశ్వాసముంచి, రికార్డు స్థాయి మెజారిటీలో శాసనసభ్యుడిగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు కోసం తాను ఎనలేని కృషి చేస్తానని, బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బళ్ళారి సిటీ కార్పొరేషన్ పరిధిలోని 11వ వార్డులో సలాం బళ్ళారి కార్యక్రమంలో వార్డ్ ప్రజలతో కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా? వార్డులో ఏవైనా సమస్యలు ఉన్నాయా? అంటూ కొద్దిసేపు ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ గతంలో పాలకులు బళ్ళారి అభివృద్ధిని ఆశించిన మేరకు అభివృద్ధి చేయకపోవడం వల్ల ప్రతి వార్డులలో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం తాను కృషి చేస్తానన్నారు. బళ్లారి ప్రజలు తనపై ప్రేమ వాత్సల్యాలను ఉంచుకొని అత్యధిక మెజారిటీతో గెలిపించారని అందువల్ల వారి సమస్యలు పరిష్కరించడంతోపాటు అందమైన బళ్ళారి గా తీర్చిదిద్దుతానన్నారు. ఇందుకు తనకు స్థానిక ప్రజలు మరియు అధికారుల సహకారం అత్యవసరం అని వివరించారు. రెండు కోట్ల రూపాయల ఖర్చుతో చిన్న మార్కెట్ ప్రాంతంలో అభివృద్ధి పనులను చేయిస్తామన్నారు. తమ కాలనీలోకి విచ్చేసిన శాసనసభ్యుడు నారా భరత్ రెడ్డి కి స్థానిక ప్రజలు అఖండ స్వాగతం పలికి తమ సమస్యలను తెలుపుకున్నారు. కార్యక్రమంలో



కార్పొరేటర్లు నూర్ మహమ్మద్, మించు శ్రీనివాస్, ముండ్లూరు ప్రభంజన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, సుబ్బరాయుడు,బి ఆర్ ఎల్ శ్రీనివాస్, హగరిగోవిందప్ప, హొన్నప్ప. ఎన్. వాసుదేవరెడ్డి, చంప చవాన్, కవిత, థియేటర్, శివ, స్థానికులు, రాజా, పెట్రోల్ వలి, శివ స్వామి, గోపి, మాస్ బసవ సుధీర్ లోకేష్ కే యం గురు సిద్దేశ్వర ఇస్మాయిల్‌నూర్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజా సుపరిపాలన చంద్రబాబునాయుడు తోనే సాధ్యం

▪ సుపరిపాలన -తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ▪ భారీ ఎత్తున్న పాల్గొన్న మండల టీడీపీ శ్రేణులు, స్థానిక ప్రజలు



**తనకళ్ళు,జులై 03(మనంన్యూస్):** పేదల పెన్నిధి నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అదేశాలుతో నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అధితిగా సుపరిపాలన -తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం న తనకల్లు మండలంలోని మల్లిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని పెద్దపల్లిలో ఇంటింటికి వెళ్లి క్యాంపెయిన్ చేస్తూ ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు.. చేయబోతున్న మంచిని వివరించారు. మహిళలు పెద్దయత్తున ఎమ్మెల్యేకి హారతులతో కేరింతలుతో స్వాగతం పలికారు.అంతేకాకుండా గ్రామంలోని సమస్యలును గ్రామ కార్యకర్తలు, నాయకులుతో చర్చించి సమస్య పరిస్కారం చేయాలనీ అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా అధ్యక్షులు కోళ్లకుంట అంజనప్ప,మహిళ మాజీ ఉమెన్ కమిషన్ మెంబర్ పర్వీన్ బాను పాల్గొన్నారు.ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ::-రాష్ట్రంలో ఉన్న ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం సూపర్ 6 మ్యానిపేస్టో చెప్పిన హామీలను తుచా తప్పకుండా పాటిస్తూ ఈ రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారని, కానీ ప్రతిపక్ష పార్టీ అని చెప్పుకోవడానికి పనికిరాని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి టీడీపీ చేస్తున్న అభివృద్ధిని సంక్షేమన్ని చూసిఓర్వలేకడైవర్ట్‌పాలిటిక్స్‌చేస్తూప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, అయిన ఒక సైకోలాగ మీడియాలో మాట్లాడం జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు . ఇట్లనే జగన్మోహన్ రెడ్డి తీరు మార్చుకొకపాతే రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు అవ్వడం ఖాయం అని ఈ





సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, సెంట్రల్ మినిస్ట్రీ హెూమ్ అఫైర్స్ మెంబర్ డాక్టర్ మూక్తియార్ బాషా, ఈశ్వర్ రెడ్డి, బడా రాజారెడ్డి, బీగం శంకర్ నాయడు, రవీంద్ర రెడ్డి, బ్రాహ్మ నంద రెడ్డి, ఆనందరెడ్డి, కుంచె నాగేంద్ర ప్రసాద్,మాజీ ఎంపీపీ హరి నాయక్,తెలుగు యువత మండల అధ్యక్షులు కావిడి ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ హస్పెటల్ డైరెక్టర్ సోంపాళ్యం నాగభూషన్, బుగుడే గోవిందు, పీజీ మల్లికార్జున, రమణయ్య, కార్యకర్తలు,బూత్,జరిపిటి రవి,మాబాషా,తిరు పల్లి దామోదర్,దస్తగిరి,పక్కిర్‌సాబ్,మురళి,రెడ్డిపిరా, ఓబులేసు, క్లస్టర్,యూనిట్ ఇంచార్జీలు,టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# చదివే ప్రతి విద్యార్థికి తల్లి ఖాతాలో రూ.15 వేలు

▪ త్వరలో రైతు ఖాతాల్లో తొలి విడుతగా అన్నదాత సుఖీభవ డబ్బులు ▪ ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ▪ ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చే ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఓడి చెరువు, జులై 03, మనం న్యూస్:** ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ.15000 లు తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వం జమ చేస్తోందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఓడి చెరువు మండలం తుమ్మలకుంట్ల పల్లి పంచాయతీలోని తుమ్మలకుంట్ల పల్లి , తాటిమేకల పల్లి, పెద్దసానివారిపల్లి గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటి కార్యక్రమానికి వెళ్ళారు." సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి కూటమి ప్రభుత్వం" అనే కార్యక్రమంలో భాగంగా భాగంగా ఇంటింటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు .వారి నుంచి పల్లె సింధూర సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుతలో రూ.7వేలు రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత



ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో చెప్పిన మాట మేరకు 90 శాతం హామీలను నెరవేర్చామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు రూ.4000లు, రూ.6000లు, రూ.15,000లు కు పెంచి పేదలకుఆర్థికభరోసానుకూటమి ప్రభుత్వం కల్పించిందని, అంతేగాక పింఛన్ దారుడు మరణిస్తే స్పౌజ్ కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేస్తామన్నారు. అలాంటి పేదల కన్నీళ్లు తుడిచి వారికి అన్ని విధాలుగా అండగా ఉండి ఒక ధైర్యాన్ని ఇచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీకి ఉన్నారని కొనియాడారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం లో ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నాము. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, తల్లికి వందనం, పల్లె పండుగ కార్యక్రమం కింద దాదాపు రూ. 4,500 కోట్లతో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్ట మని తెలిపారు . నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంజరిగిందని ప్రజలకు వివరించారు.

విద్యార్థులకు గణితం బోధించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి : తుమ్మలకుంట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి, 4వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గణితం బోధించారు. గణితంలో స్థానం విలువ , ముఖ విలువ గణితాన్ని విద్యార్థులకు ఎమ్మెల్యే బోధించారు.ప్రభుత్వం నుంచి పాఠ్య పుస్తకాలు, బ్యాగ్ లు విద్యార్థులందరికీ అందాయా అని ఎమ్మెల్యే పల్లె సింధూర విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . పాఠశాలల్లో మధ్యాహ్నం మంచి భోజనం అందిస్తున్నారా ,గుడ్డు ,చిక్కి ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగారు. అన్ని బాగున్నాయని విద్యార్థులు పేర్కొనడంతో అయితే మీరు బాగా చదువుకుని మంచి ప్రయోజకులు కావాలని ఎమ్మెల్యే విద్యార్థులను కోరారు. గొర్రెలకు నులిపురుగుల మందులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే : తుమ్మల కుంట్లపల్లి లో ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగాసుధాకర్ నాయుడు అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రెలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా గొర్రెలకునట్టలనివారణమందులువేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వెంట కూటమి పార్టీల నాయకులు మండల టీడీపీ కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి , సర్పంచ్ శ్రీదేవి రవి నాయుడు , రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ ,టీడీపీ నాయకులు శ్రీరాములు , వెంకటాపురం సర్పంచ్ శంకర్ రెడ్డి , ఎంపీటీసీ శ్రీనివాసులు ,టిడిపి సీనియర్ నాయ కులుతుమ్మల మహబూబ్ బాషా డాక్టర్ జాకీర్అహమ్మద్,రాజారెడ్డి, జయమ్మ , బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి,బోయశివారెడ్డి,హరూన్ , ముని నాయుడు,వెంకటేష్ నాయుడు ,జనార్దన్ రెడ్డి , నాగరాజు, శ్రీనివాసులు,కుర్లిగంగిరెడ్డి,ఇర్ఫాన్,ఇర్షాద్, ఆంజనేయులు ,గొల్లపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి , సోమశేఖర్ , అంజి కూటమి కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సర్పంచులకు శిక్షణ



**పెనుకొండ జూలై 3 మనంన్యూస్ :** మహిళా సాధికారత సాధించడం మరియు స్థానిక స్వపరిపాలన ద్వారా గ్రామీణ అభివృద్ధి అనే అంశంపై నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల మహిళా సర్పంచులకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమంను పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో నరేష్ కృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపురుషాధిక్య సమాజంతో మహిళా సాధికారత సాధించి తద్వారా పరిపాలనలోమహిళాసర్పంచులు చురుకుగా పాల్గొనడం వల్ల గ్రామీణాభివృద్ధి సాధించడంసాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కమలాబాయి, మజీద్, త్రివేణి, సోనియా, మహిళా సర్పంచులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి చేయూత నివ్వాలి

**రాప్తాడు, జూలై 3,మనంన్యూస్:** రాప్తాడు మండలాధికారులు పాలకవర్గ సభ్యులుమండల అభివృద్ధికి చేయూతనివ్వాలని మండలాధ్యక్షురాలు జయలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలోని చిన్నారులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలల్లో అందించే పౌష్టికాహారం తో మహిళలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాల్లో ని మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఉపాధి హామీలో పథకాలతో ఉద్యాన పంటలు సాగు చేయాలన్నారు.విద్యుత్తు శాఖ అధికారులు విద్యుత్ సరఫరా లో సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పరిష్కరించాలన్నారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి స్థానికులకు సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, తహసిల్దార్ విజయ కుమారి, ఉప ఎంపీపీలు రామాంజనేయులు, వరలక్ష్మి, జడ్పిటిసి సభ్యురాలు హైమావతి, మండలాధికారులు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన వాటి పరిష్కారానికి చర్యలు

▪ రైతు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరుకు కృషి చేయండి ▪ ఇంచార్జి తహసీల్దార్ హసీనా సుల్తాన్

**మడకశిర,జులై 03,మనంన్యూస్:** ప్రతి సోమ వారంప్రజాసమస్యలపరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి వచ్చిన వినతులు వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మడకశిర ఇంచార్జి తహసీల్దార్ ఆర్ఎస్ హసీనా సుల్తాన్ తెలిపారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మండలం లోని వీఆర్ఓ,రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి వచ్చిన సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించేందుకు వీఆర్ఓలు తమవంతు బాధ్యతగా కృషి చేయాలన్నారు.అదేవిధంగా పట్టాదారు పాస్ పుస్తకాలు కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు మ్యుటేషన్ వేగవంతం చేయాల్సిందిగా ఆమె ఆదేశించారు. ఏదిఏమైనను ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా పాటు పడాల్సిందిగా తహసీల్దార్ పలుసూచనలు, సలహాలునిచ్చారు.మండలరెవెన్యూఇన్స్పెక్టర్ ఎస్.సోమశేఖర్రెడ్డి,ఎన్నికలవిభాగంసీనియర్అసిస్టెంట్ ఎచ్ ఎస్రాకకృష్ణ,జూనియర్అసిస్టెంట్ విజయ్ కుమార్,మండలంలోని వీఆర్ఓలు,సిబ్బంది పాల్గొన్నారు.



## అతిథి ఉపన్యాసకుల సమస్యలు పరిష్కరించాలి

**బళ్ళారి, జూలై 03, మనం ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పియు కళాశాలలో గౌరవ వేతనం పై సేవలు అందిస్తున్న అతిథి ఉపన్యాసకుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పియు కళాశాల గెస్ట్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు, డా. దుర్గప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పత్రిక భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ పియు కళాశాలలో అతిథి ఉపన్యాసకులుగా అనేక సంవత్సరాలు నుండి విద్యా సేవలు అందిస్తున్న గౌరవ ఉపన్యాసకులకు రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. చాలీచాలని జీతాలతో, భ ద్రత లేకపోయినా సైతం, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని తాము విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనేక సంవత్సరాలు నుండి ప్రభుత్వానికి తమ సమస్యలు వివరించిన కూడా పట్టించుకోలేదన్నారు. అంతేకాకుండా గత సంవత్సరం, ప్రభుత్వం విడుదల చేసిన అతిథి ఉపన్యాసకుల వ్యతిరేక విధానాన్ని తాము తీవ్రంగా విరోధిస్తున్నట్లు తెలిపారు.



తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు ఇప్పటికే ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులకు అనుగుణంగా తమకు న్యాయం చేకూర్చాలని స్పష్టం చేశారు. పర్మనెంట్ లెక్చరర్ లతో సమానంగా తాము విధులు నిర్వహిస్తున్న జీతభత్యాలు చెల్లింపులు, ఉద్యోగ భద్రత కల్పించడంలో ప్రభుత్వం ఎందుకు తారతమ్యం చేస్తుందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో, సంఘం కార్యదర్శి డి సిద్దేష్, సహ కార్యదర్శి రుద్రమని, ఇతర పదాధికారులు టీ జయరాం శివకుమార్ అంగిడి సంధ్య భాయ్, రాజ్యలక్ష్మి సౌభాజ్యోతి గురు రాజ్ హెచ్ఎం రమేష్ ఎం రఫీ, రామచరణప్ప బాలచంద్ర ఎర్రి స్వామి లతో పాటు పలువురు అతిథి ఉపన్యాసకులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రతి శాఖపై నమ్మకం పెరిగేలా పనిచేయాలి

– ప్రతి శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు వారి సంతృప్తి మేరకు ఉండేలా చిత్తశుద్ధితో చేపట్టి ప్రజలలో పాజిటివ్ రెస్పాన్స్ పెరిగేలా పనితీరు ఉండాలి

**అనంతపురం, కలెక్టరేట్ జులై 03 మనంన్యూస్ :** ప్రతి శాఖ వారు ప్రజలకు అందిస్తున్న సేవలు వారి సంతృప్తి మేరకు ఉండేలా చిత్తశుద్ధితో చేపట్టాలని, ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజా స్పందన సమీక్ష ఉన్నత స్థాయిలో సమీక్షిస్తున్నారని, అన్ని శాఖల వారు సదరు అంశానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ నుండి డిఆర్డీఏ, సివిల్ సప్లైస్, వైద్య ఆరోగ్య, ఏపీఎస్ఆర్టీసీ, మున్సిపాలిటీ, ల్యాండ్ అండ్ సర్వే,అన్న క్యాంటీన్ల, విద్యుత్ తదితరసంబంధిత శాఖల పనితీరుకు సంబంధించి ఐవిఆర్ఎస్ ప్రశ్నల అనాలసిస్ సర్వేపై గురువారం జూమ్ కాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబంధించి ఐ వి ఆర్ఎస్ అనాలిస్ సర్వే సంబంధించిపిపిటితయారుచేయాలని సంబంధిత ఎచిన శాఖ అధికారులు ఆదేశించారు. శాఖల కు సంబంధించి ప్రజలలో మరింత సంతృప్త స్థాయి మరియుపాజిటివ్రెస్పాన్స్పెరగడానికి అధికారులు మరింత బాధ్యతతో పని చేయాలన్నారు.



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

# అట్టహాసంగా టీడీపీ నాయకులు కుంచపు వెంకటేశులు జన్మదిన వేడుకలు



**అనంతపురం, జులై 3 మనంన్యూస్ :** టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని వడ్డెర సంఘం జిల్లా కార్యాలయంలో కుంచపు వెంకటేశులు పుట్టినరోజు సందర్భంగా గజమాలతో ఆయనను టీడీపీ, వడ్డెర సంఘం నాయకులు, బంధు మిత్రులు సత్కరించి భారీ కేక్ కట్ చేయించారు. అనంతరం స్వీటు తినిపించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని బాలింతలవార్డులో బ్రెడ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. అలాగే మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రంలో అంధులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, అలాగే జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లు రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్నారు.తెలుగుదేశంపార్టీలో తన ఊపిరి ఉన్నంత వరకు పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వడ్డే మంజునాథ్, దలవాయివెంకట నారాయణ,తాడాల నాగభూ షణం, అక్కులప్ప, వేణుగోపాల్, రవి, ఆర్కే రామకృష్ణ, ప్రసాద్, రామ్మోహన్, పుల్లారెడ్డి, శివయ్య, రాజు, కడియాల కొండన్న, రవి, ఉజ్జినప్ప, కొట్టాలపల్లి సుధాకర్, లక్ష్మన్న, వెంకటరాముడు, బ్రహ్మయ్య, భాష, భాస్కర్, సతీష్, కార్తికేయ, శ్రీనివాసులు, దేవేందర్ రెడ్డి, వెంకటప్ప, బాలాజీ, శ్రీధర్, గంగులకుంట రమణ, పల్లపు రాజు, ఎల్లప్ప, పరంధామ రెడ్డి, మస్తాన్, చంద్రమోహన్ గుప్తా, దేవల్ల హరి, ఆదినారాయణ, హనుమంతు, రఘు, మధు, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్‌ఆర్సీపీ యూత్ వింగ్ అధ్యక్షుడు శేషాద్రి జన్మదిన వేడుకలు



**మడకశిర,జులై 03,మనంన్యూస్:** మడకశిర వైఎస్‌ఆర్సీపీ యూత్ వింగ్ అధ్యక్షుడు శేషాద్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మడకశిర పట్టణంలోని వైసీపీ లీగల్ సెల్,రాష్ట్ర కార్యదర్శి వైసి గోవర్ధన్ రెడ్డి నివాసం ఆవరణంలో గురువారం శేషాద్రి జన్మదినోత్సవం సందర్బంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు,ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్బంగా వైసీపీ శ్రేణులు,కార్యకర్తలు,అభిమానులు శేషాద్రికి శాలువా కప్పి,పూలమాలలువేసి ఘనంగా సన్మాంచారు.జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్బంగా శేషాద్రి మాట్లాడుతూ తన జన్మదినోత్సవం సందర్బంగా తనకు ప్రత్యేక్షం గా, పరోక్షంగా,వాట్సాప్,ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తూ,సన్మానిస్తున్న దీవించి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున అయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకెట్ గోవర్ధన్ రెడ్డి,ఇంచార్జి ఈరలక్కప్ప, మడకశిర నియోజకవర్గం వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ గౌడనహల్లి మాలే గౌడ్, మండల కన్వీనర్ రామిరెడ్డి ,మడకశిర పట్టణ అధ్యక్షులుబోయసతీష్ కుమార్,ఎస్సీ సెల్ నాయకుడు మంజునాథ్, నాయకులుఅంజలి,నగేష్,గోపి,ధను, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఫార్మా కెమికల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం..

## అనంతలోని సప్తగిరి క్యాంపర్ ఫ్యాక్టరీలో మాక్ డ్రిల్



**అనంతపురం జులై 03 మనంన్యూస్ ప్రతినిధి:** తెలంగాణలో ఇటీవల పాశమైలారం సీగాచి ఫార్మా కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన భారీ అగ్ని ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు గురువారం అనంతపురం శివార్లలోని వడియంపేట సప్తగిరి క్యాంపర్ ప్రైవేట్ ఫ్యాక్టరీ లో మాక్ డ్రిల్ నిర్వహించారు.ఫ్యాక్టరీ లోని కెమికల్ స్టోరేజ్ యార్డులో అగ్ని ప్రమాదం సంభవించినపుడు ఎటువంటి చర్యలు చేపట్టాలి, కార్మికులను ఎలా రక్షించాలి, ఆస్తినష్టం సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం కోసం అగ్నిమాపక విభాగం వారు ఫ్యాక్టరి కార్మికులు, ఇతర లైన్ డిపార్మెంట్ల సిబ్బంది కలసి అవగాహన ప్రదర్శన నిర్వహించారు.రక్షణ చర్యలను చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అక్కడున్న సిబ్బంది ఎలా స్పందించాలి, ఎవరెవరు ఎటువంటి కార్యక్రమాలు చేయాలి, క్షత గాత్రులను సురక్షిత ప్రాంతాలకు ఎలా తరలించాలి, వారికి సకాలంలో వైద్య సేవలు ఏ విదంగా అందించాలి తదితర విషయాలపైఅవగాహన కల్పించారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినపుడు ఫ్యాక్టరీ సిబ్బంది, ఇతర లైన్ డిపార్టుమెంట్ సిబ్బంది సమాయత్త పరచడంలో అనుభవం కొరకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి వి. శ్రీనివాసరెడ్డి,ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ,ఇన్స్పెక్టర్ మురళీ కృష్ణ, ఫ్యాక్టరీ మేనేజర్ హనీఫ్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి లింగమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# పెనుకొండలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**పెనుకొండ జులై 3 మనం న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సవితమ్మఆదేశాలమేరకు గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. పట్టణ టీడీపీ నాయకులు , కార్యకర్తలు, బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జీలు ఎన్డీఏ కూటమి నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజల యోగక్షేమాలు, కష్టసుఖాలు అడిగి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ప్రజల అవసరాలు గుర్తించి పథకాలను అమలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం నిధులు దోచుకోవడం ప్రజలను వంచించడం కూటమి నాయకులు చేయలేరని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను, ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్ల పంపిణీ, బడి ఈడు పిల్లలందరికీ తల్లికి వందనం , మహిళలకు గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలు దేశంలో మరెక్కడలేని విధంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు పథకం, అన్నదాత సుఖీభవ అమలు కానున్నాయని పేర్కొన్నారు.అమరావతిరాజధాని,పోలవరంనిర్మాణం పూర్తి చేసి ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలపడం చంద్రబాబు సంకల్పమనిస్పష్టంచేశారు.ఈకార్యక్రమంలోటిడిపిపట్టణ కన్వీనర్ శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, వార్డు ఇంచార్జీలు రామలింగ, షౌకత్, నాయకులు పాలడుగు చంద్ర, రఘువీర చౌదరి, డ్వాక్రా రామాంజనేయులు, సాయి ప్రసాద్, చంద్రకాంతమ్మ, నారాయణ నాయక్, లక్ష్మి దేవమ్మ, స్టుడియో సూరి, షమూన్, రాజేంద్ర ప్రసాద్, బోయ రాము, ఈ రాము, అంజే నాయక్, రంజిత్‌నాయక్, సలీం, అమాన్, నజీర్, వడ్డి ఆంజనేయులు, వలీఫీరా, అస్లాం, నరసింహులు, చెండ్రాయుడు, గోపాల్, అబ్దుల్లా, హోండ్స్ నారాయణ, షాలు, శివ,కూటమి నాయకులు, క్లస్టర్, బూతు ఇంచార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బియ్యం కార్డు లబ్ధిదారులకు సకాలంలో సక్రమంగా సరుకులు అందించాలి

– సిఎస్‌డిటి లక్ష్మీనరసింహం



**మడకశిర,జులై 03,మనంన్యూస్:** బియ్యం కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా అందిస్తున్న నిత్యావసర సరుకులను సకాలంలో,సక్రమంగా అందించాలని మడకశిర సిఎస్‌డిటి లక్ష్మీనరసింహం డీలర్లకు తగిన సూచనలు,సలహాలు నిచ్చారు.మండలంలోని వైబి హళ్లి పంచాయతీ కొండంపల్లి గ్రామంలోని చౌక దుకాణంను గురువారం అయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు.నిత్యావసర సరుకుల నిల్వను అయన పరిశీలించారు.షాపులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ సదరు డీలర్‌ను అడిగి తెలుసుకున్నారు.ఏది ఏమైనను ప్రభుత్వం నిర్దేశించిన విదంగా డీలర్లుకార్డు లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం,నిత్యావసర సరుకులు పంపిణి చేయాలన్నారు.అదేవిదంగా వృద్ధులైన కార్డు లబ్ధిదారులకు ముందుగానే వారి ఇంటివద్దకే వెళ్లి సరుకులు అందించాలన్నారు.కార్డు లబ్ధిదారులనుంచి ఎలాంటి పిర్యాదులు రాకుండా డీలర్లు జాగ్రత్తగా సరుకులు పంపిణి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్లు,కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహిళా కూలీలతో కాలవన్న మాటామంతి



**రాయదుర్గం జూలై 3 మనం న్యూస్ :** కణేకల్లు మండలం ఆదిగానిపల్లి సమీపంలో పొలం పనుల్లో ఉన్న మహిళా కూలీలను కలిసిన ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పత్తి చేనులో కోతల్లో నిమిగ్నమై ఉన్న మహిళలు గురువారం ఉదయం అటుగా వెళుతున్నఎమ్మెల్యేకాలవశ్రీనివాసులును గమనించి ఆయనతో మాట్లాడేందుకు రోడ్డు వద్దకు వచ్చారు. దీంతో ఆయనే వాహనం దిగి పొలంలోకి వెళ్లి అక్కడ పనిచేస్తున్న వారిని కలిసి మాట్లాడారు. తల్లికి వం దనం సొమ్ము అందరి పిల్లలకుఅందిందాలేదాఅనిఆరాతీశారు. చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు తమ పిల్లలందరికీ డబ్బులిచ్చారని వారు ఆనందంగా ఎమ్మెల్యేకు చెప్పారు. వారిలో ఇద్దరు మాత్రం తమ పిల్లలకు ఇంకా రాలేదని త్వరలో వస్తుందని సంభందిత ఉద్యోగులు చెప్పారన్నారు. పెన్షన్ డబ్బులు పెంచడం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం తమకెంతో ఆనందాన్ని కల్గిస్తోందని మహిళలు పేర్కొన్నారు. ఇంకా రైతుల ఖాతాల్లో త్వరలో డబ్బులేస్తామని, ఆగస్టులోమహిళలకు ఉచిత బస్సు ప్రయాణ యోగం కలుగుతుందని ఎమ్మెల్యే కాలవ వారికి వివరించారు. ఇన్ని మంచి పనులు చేస్తున్న చంద్రాబాబును మహిళలందరూనిండుమనసుతోఆశీర్వదించాలని ఎమ్మెల్యే వారిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, ఉప్పర ఆనంద రాజు, ఆది,సుదర్శన్,వన్నా రెడ్డి, బిటి రమేష్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సుపరిపాలనలో తొలి అడుగు



**చిలమత్తూరు, జూలై 3, మనం న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల పరిధిలో శుక్రవారం నుంచి మొదలు పెట్టనున్నట్లు టీడీపీ కన్వీనర్ ఎగవింటి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. చిలమత్తూరులోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాల అనంతరం ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వంమొదటి ఏడాది చేసిన అభివృద్ధిని, ప్రజలకు అందజేసిన సంక్షేమాన్ని తెలపనున్నట్లుచెప్పారు.అంతేకాకుండాప్రజలసమస్యలను అడిగి తెలుసుకోనున్నట్లుచెప్పారు.మండలపరిధిలోనిటీడీపీ కుటుంబ సభ్యులైన నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా యాంటీ డ్రగ్స్ ర్యాలీ కార్యక్రమం



**హిందూపురం జూలై 03 (మనంన్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ నిర్మూలనపై గురువారం బారీ ర్యాలీ నిర్వహించారు. కూటమి పార్టీల కుటుంబ సభ్యులు ర్యాలీలో పాల్గొన్నారు. హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ ర్యాలీ కార్యక్రమం చిన్న మార్కెట్ నుండి ప్రారంభమై మెయిన్ బజార్, గాంధీ సర్కిల్, నాలుగు సింహాల యన్ టి ఆర్ విగ్రహం, అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది.ర్యాలీ చిన్న మార్కెట్ నుండి వయా మెయిన్ బజార్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అంతే కాకుండా నియోజకవర్గం నాయకులు, పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, కార్యకర్తలు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆసక్తి చూపారు.



## మొహర్రం వేడుకలను శాంతియుతంగా జరుపుకోండి

ఘర్షణలకు పాల్పడితే తాట తీస్తాం...సీఐ రాజు



**కూడేరు జులై 3 మనంన్యూస్ :** మొహర్రం వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ రాజు సూచించారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మొహర్రంను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. వ్యక్తిగత రాజకీయ కక్షలను దృష్టిలో ఉంచుకొని గొడవలకు దిగడం వంటివి జరిగకూడదన్నారు. శాంతియుతంగా, సామరస్యంగా ప్రజలంతా కలిసిమెలిసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను జరుపుకోవాలని ప్రజల మధ్య ఐక్యత, సామరస్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేననని తెలిపారు.

## రాయితీ రుణాలకోసం దరఖాస్తు చేసుకోండి

ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్



**అగళి,జులై 03 మనంన్యూస్:** అగళి మండలం లోని మైనారిటీ యువతి యువకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటి ఫైనాన్స్ కార్పొరేషన్ రాయితీ రుణాలకు 2025- 26 వ సంవత్సరానికి సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండలానికి 3 యూనిట్లు స్వయం ఉపాధి రుణాల కొరకు మంజురైనాయని వీటి కోసం దరఖాస్తు చేసుకొనుటకు ఆసక్తి వుండి 21 సంవత్సరముల నుండి 50 సంవత్సరాలు లోపు వయస్సువున్న వారు ఆన్లైన్ నందు ధరకాస్తు చేసుకోవచ్చన్నారు.దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.యువతీ యువకులు ఆయా పంచాయతీలకు సంబంధించిన సచివాలయా లలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.అర్హత ఆసక్తిగల యువత సకాలంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో తెలిపారు.మరిన్ని వివరాలకు ఎంపీడీవో కార్యాలయం లేదా సచివాలయ సిబ్బందిని సంప్రదించవచ్చన్నారు

## రొళ్ల మండలంలో సుపరిపాలనపై ఇంటి ఇంటికి కరపత్రాల పంపిణీ


– ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు



**రొళ్ల,జులై 03,మనంన్యూస్:** రొళ్ల మండలంలోని హొట్టేబెట్ట,కల్లు రొప్పం,గుడ్డ గుర్కి,వన్నప్ప పాళ్యం,జిఎన్ పాళ్యం గ్రామాలలో గురువారం ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కన్వీనర్ విఎం పాండురంగప్ప ఆధ్వర్యంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో ప్రజలకు అందించిన సుపరిపాలన పట్లగడప గడపకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న విషయం తెల్సిందే నన్నారు. సుపరిపాలనకు సంబంధించిన కరపత్రాలకు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందించడమే దీన్ని ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజల నుండి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై స్పందన అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే పర్యటించిన గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పాఠశాలలు, అంగన్వాడీలు వంటి వాటిలో అందుతున్న సదుపాయాలు, చేయాల్సిన మార్పులు చేర్పులపై కూడా ఎమ్మెల్యే తగు చర్యలు తీసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు. స్థానిక పార్టీ నాయకులను ప్రజా సమస్యలపై ఉదారంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు సైతం ప్రజలు తమ వద్దకు ఏ సమస్యపై వచ్చినా వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గురుమూర్తి,జిల్లా కార్యదర్శి ఎస్.రవిభూషణ్, మండల కన్వీనర్ జికె ఈరన్న,మాజీ మండల కన్వీనర్ దాసిరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



## శాంతినారాయణకు ప్రతిభా పురస్కారం : పలు సాహితీ సంస్థల శుభాకాంక్షలు



**అనంతపురం, జూలై 3 మనం న్యూస్ :** ప్రసిద్ధ నవలా కథా రచయిత, కవి, కాలమిస్టు, సాహిత్య సేవకుడు డా. శాంతి నారాయణకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2023 వ సంవత్సరానికి నవలా/కథా విభాగంలో ప్రతిభా పురస్కారం ప్రకటించింది. ఈసందర్భంగా డా శాంతి నారాయణకు శ్రీశ్రీ కళావేదిక, అభ్యుదయ రచయితల సంఘం, సాహిత్య భారతి, ఉమ్మడిశెట్టి సాహిత్య ట్రస్ట్, జిల్లా రచయితల సంఘం, తెలుగు వెలుగు, సాహిత్య భారతి, స్పందన అనంతకవుల వేదిక, సాహితీ స్రవంతి, మానవత, అనంత సాహితీ ప్రస్థానం ట్రస్ట్, ఉమరాలీషా సాహిత్య సంస్థ, తెలుగు భాషా సంరక్షణ సమితి, తపన సాహిత్య వేదిక మొదలైన సాహితీ సాంస్కృతిక సామాజిక సంఘాలు శుభాకాంక్షలు చెప్పాయి. డా. శాంతి నారాయణ దాదాపు 70 కథానికలు, నాలుగు నవలలు రచించారు. రెండు సంపుటాలు కవిత్వం రాశారు. నాగలకట్ట సుద్దులు రెండు సంపుటాలు ప్రచురించారు. అనంతపురం జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా అద్భుతంగా పనిచేశారు. విమలాశాంతి సాహితీ సామాజిక సామాజిక సేవాసమితి ద్వారా రచయితలకు పురస్కారాలను, సీనియర్ రచయితలకు జీవిత సాఫల్య పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు.

## భూమనందశ్రమంలో నిత్యాన్నదానంకు అనూహ్య స్పందన

– ఉచిత వాస్తు సలహాలకు అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు – ప్రముఖ వాస్తు పండిత్ చందక చర్ల ధనుంజయస్వామి



**మడకశిర,జులై 03,మనంన్యూస్:** మడకశిర పట్టణం సమీపంలోని పెను కొండ రోడ్డులో గల భూమాందాశ్రమంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానంనకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నదని ఆశ్రమం వ్యవస్థా పకులు, ప్రముఖ వాస్తు పండిత్ చందకచర్ల ధనుంజయస్వామి తెలిపారు. ఆశ్రమంలో ప్రతి నెల నిర్వహిస్తున్న వాస్తు పట్ల ఉచిత సలహాలు భాగంగా గురువారం ఆశ్రమంలో నిర్వహించిన వాస్తు ఉచిత సలహాలు ,సూచనలు కోసం సదూర ప్రాంతాలనుంచి అధికసంఖ్యలో ప్రజలు తరలి రావడం విశేషం.ఈ సంద ర్భంగా స్వామీజీ మాట్లాడుతూ భూమాందాశ్రమంలో ప్రతి నెల 3వ తేదీన నిర్వహిస్తున్న వాస్తు పట్ల ఉచిత సలహాలు,సూచనలకు కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు తదితరసదురాప్రాంతాలకు చెందిన ప్రజలు ఆశ్ర మంనకు విచ్చేసిన సందర్భంగా వారికి భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. వాస్తు దోష నివారణ,కొత్తగా నిర్మించే ఇళ్ళు,ప్యాక్టరీలు,షాపింగ్ కాంప్లెక్స్ లు, తదితర నిర్మాణంనకు స్కెచ్, ఉచిత సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింద న్నారు. పలువురు తాము నివాసం ఉంటున్న ప్రాంతానికి వచ్చి పునాదులు,వేసి ఇవ్వాలని,వాస్తు దోశ నివారణలు చూపాలని వాస్తుపండిత్ ధనుంజయ స్వామిని అభ్యర్థించడం విశేషం.ఈ కార్యక్రమంలో స్వామి శిష్య బృందం రామాంజినేయులు, రవి చంద్ర, తదితరులతో పాటు కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు,మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

## గుండుమలలో సుపరిపాలనలో తొలి అడుగుకు అనూహ్య స్పందన

– మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప



**మడకశిర,జులై 03,మనంన్యూస్:** ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి వారి ఆదేశాల మేరకు గుండుమల గ్రామంలో గురువారం నిర్వహించిన సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నదని స్థానిక మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప తెలిపారు. గుండుమల గ్రామపంచాయతీ కెఎస్ తాండ గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా గుండుమల చంద్రప్ప ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ప్రజలకున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి కూటమి ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలనలను వివరిస్తూ , ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం, తల్లికి వందనం అమలు, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ, పరిశ్రమలు నెలకొల్పడం, తదితర అనేక కార్యక్రమాలను ప్రజలకు వివరించారు, ప్రజల తాగునీరు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, రేషన్ కార్డ్, విద్యుత్ సమస్య, ప్రభుత్వ ఇల్లు, వైద్య ఆరోగ్య, సేవల, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దొరస్వామి, టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణప్ప, వైస్ సర్పంచ్ జీఆర్ రంగనాథ్, మెంబర్ కృష్ణమూర్తి నాయక్, మాజీ డీలర్ తిప్పేస్వామి, గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాగరాజ్, 209 బూత్ కన్వీనర్ మురళీధర్, కో కన్వీనర్. వసంత్ కుమార్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పల్లప్ప, మాజీ మెంబర్గోవిందనాయక్,నాయకులు లక్ష్మి నారాయణ, రాజు నాయక,చీమల్ నాయక్, గోవిందా నాయక్, శ్రీరామ్ నాయక్, గోపాల్ నాయక్, రఘు తదితరులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## 10న జరిగే గురు పౌర్ణమి వేడుకలకు బిక్షాటన

– నీలకంఠాపురం దేవస్థానముల కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి



**మడకశిర,జులై 03,మనంన్యూస్:** ఇదే నెల 10న గురువారం మడకశిర మండలంనీలకంఠాపురందేవస్థానములులోనిశ్రీ షిర్డి సాయిబాబా దేవాలయం లో నిర్వహించే గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా గురువారం పంచాయతి కేంద్రమైన గోవిందాపురం గ్రామంలో సిడబ్ల్యుసి సభ్యులు, నీలకంఠాపురం దేవస్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి జోలే పట్టి గ్రామం వీధుల గుండాఇంటింటికీవెళ్లి బిక్షాటన చేపట్టారు. గురు పౌర్ణమి వేడుకల్లో ప్రజలం దరినీ భాగస్వాములను చేసేందుకు రఘువీరారెడ్డి జోలే పట్టి బిక్షాటన చేపట్టారు.గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించేందుకు భక్తులు, ప్రజలతో కలిసి జోలెపట్టిభిక్షాందేహిఅంటూభిక్షాటనచేపట్టడం విశేషం. గ్రామస్తులతో బియ్యం, నిత్యవసర సరుకులను భిక్షంగా స్వీకరిం చారు.ప్రజలం దరినీ, బాబా భక్తుల ను గురు పౌర్ణమి వేడుకలల్లో భాగస్వామ్యం చేస్తూ ప్రతి ఒక్కరిని ఆహ్వానిం చారు.ఈ కార్యక్రమంలో మడకశిర శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయం వ్యవస్థా పకులు, మాజీ డిఎస్పీ ఓ.చంద్రశేఖర్ రెడ్డి,సదాశివారెడ్డి, పూజారప్ప, జనార్దన్ రెడ్డి,నీలకంఠాపురం, గోవిందాపురం గ్రామస్తులు,బాబా భక్తులు పాల్గొన్నారు.



## మడకశిర ఉపాధి హామీ పథకం ఏపిడిగా శివా నంద నాయక్



**మడకశిర,జులై 03,మనంన్యూస్:** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మడకశిర ఏపిడిగా శివానంద నాయక్ తన పదవి బాధ్య తలను స్వీకరించారు.ఇప్పటి వరకు ఇక్కడ ఇంచార్జి ఏపీడిగా ఉన్న లక్ష్మీనారాయణ బధలిపై వెళ్లారు.హిందూపురం రెగ్యులర్ ఏపీడీగా ఉన్న శివానంద నాయక్ మడక శిర ఏపీడీగా బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మేరకు నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న వివిధ పనులను సకాలంలో పూర్తి చేసే విదంగా తనవంతు బాధ్యతగా చర్యలు తీసుకుంటామన్నారు.త్వరలోనే అన్ని మండలాల్లో పర్యటించి ఏపీఓ,టిఏ,ఎఫ్ఏ,తదితర సిబ్బందింతో సమావేశమై క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేసేవిదంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓలు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని డీలర్ షిప్ లలో టొయోట సర్వీస్ క్యాంపెయిన్

**అనంతపురం, జులై 3 మనంన్యూస్ :** అద్భుతమైన ఈ టొయోట సర్వీస్ క్యాంపెయిన్ ద్వారా టైర్, బ్యాటరీ పరీక్షతో 20 పాయింట్లు ఉచిత వాహన తనిఖీ, లేబర్ చార్జీలపై 10 శాతం వరకు తగ్గింపు, టి గ్లోస్ మాన్సూన్ కేర్ ప్యాకేజీ పై 10 శాతం తగ్గింపు, ఇంటీరియర్ క్లీనింగ్, విండ్ షీల్డ్ పాలిష్, హెడ్‌లాంప్‌పునరుద్ధరణ, వాసన తటస్థీకరణ కలిగి ఉంటుంది. వర్షాకాలంలో సరైన దృశ్య మానస పరిశుభ్రత సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది. టైర్లు, బ్యాటరీలపై ఆకర్షణీయమైన ఆఫర్లు ఉన్నట్లు సంస్థ ప్రతినిధి వాయిస్ లైన్ సిద్దామని తెలిపారు. కస్టమర్ ఫస్ట్ విధానం ద్వారా టొయోట సర్వీస్ క్యాంపెయిన్ ప్రారంభించడంపట్లతాము ఎంతో సంతోషంగా ఉన్నామన్నారు. ఈ అవకా శాన్నిఉమ్మడిజిల్లాలటొయోట కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## ఉచిత విద్యకు తూట్లు పొడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఉచిత విద్య సీటు వచ్చిన 5 వేలు చెల్లించాలని.. హుకం జారీ
- డీఈఓ ప్రసాద్ బాబుకు ఏఐఎస్‌బీ వినతి
- విద్య హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి



**అనంతపురం, జుల్కె 3 మనంన్యూస్ :** విద్యా హక్కు చట్టాన్ని నీరుగారుస్తూ ఉచిత విద్య సీట్లకు తూట్లు పొడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డిపల్లి పృథ్వీ మాట్లాడుతూ.. విద్య హక్కు చట్టం ప్రకారం ఉచిత సీట్లు పొందిన విద్యార్థు లను, విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుస్తకాలు, యూనిఫామ్‌లు పేరుట వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబం ధనల ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ముద్రించిన పాఠ్యపుస్తకాలు విక్రయించకూడదని నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కి ఆ పాఠశాలల పేరుతో ముద్రించిన పుస్తకాలను విక్రయిస్తూ.. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఉచిత సీటు వచ్చిన, మరోవైపు పుస్తకాలు యూనిఫామ్ విద్యార్థులకు అవసరమైన ఇతర సామాగ్రి తమ వద్దనే కొనుగోలు చేయాలని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఉచిత సీటు వచ్చిన 5 వేల రూపాయలు చెల్లించాలని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థి తల్లిదండ్రుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఉచిత సీటు పొందిన వారికి ప్రభుత్వం ఫీజు ఇవ్వడం లేదని, అందుకే తాము పుస్తకాలకు, యూనిఫామ్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నామని పాఠశాల యాజమాన్యంచెప్పడంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్య హక్కు చట్టాన్ని నీరుకారుస్తూ పాఠశాలల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు విక్రయిసూ.. ఉచిత విద్య సీట్లకు తూట్లు పొడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.లేనిపక్షంలోప్రత్యక్ష ఆందోళనలకు శ్రీకారంచుడతామనిడీఈఓకి ఏఐఎస్‌బి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు విజయ్, అశోక్, హర్షవర్ధన్, కొండారెడ్డి, అరుణ్ కుమార్, కుల్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ క్రైస్తవ దినోత్సవం



**రాయదుర్గం జూలై 3 మనం న్యూస్ :** పట్టణంలోని పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక మూత్రస కాలనీ లోని యె రుషలేము ప్రార్థన మందిరం చర్చిలో భారతీయ క్రైస్తవ దినోత్సవం అధ్యక్షులు పాస్టర్ జి.జయ చంద్రబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యక్షులు జె. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జూలై మూడవ తేదీని భారతీయ క్రైస్తవ దినోత్సవంగా క్రైస్తవులు జరుపుకుంటున్నారన్నారు. క్రీస్తు శకం 52వ సంవత్సరంలో ఏసుక్రీస్తు ప్రభువు 12 మంది శిష్యులలో ఒక్కడైన తోమా భారతదేశానికి సువార్తను తీసుకుని వచ్చి క్రీస్తు ప్రేమను భారతదేశ ప్రజలకు పంచి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి క్రీస్తు శకం 72వ సంవత్సరంలో జులై మూడవ తేదీన అప్పటి మద్రాసు పట్టణంలో హతసాక్షి కావడం జరిగింది. ఆయన యొక్క సేవలను గుర్తించినటువంటి భారత ప్రభుత్వము ఆయన మరణించినటువంటి రోజైన జూలై మూడవ తారీఖున భారతీయ క్రైస్తవ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు.భారతదేశ ప్రభుత్వము 1972లో ఆయన పేరిట స్టాంపును కూడా విడుదల చేసి తోమా ను గౌరవించిందన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి పాస్టర్ టి ప్రేమ్ కుమార్ మరియు కోశాధికారి పాస్టర్ పి ఆనంద మాట్లాడుతూ ఇది కేవలం క్రైస్తవులకే కాదు ప్రేమా క్షమాపణ సామాజిక సేవ దృఢమైన విశ్వాసానికి ప్రతీకగా తోమా మనకు చరిత్రలో నిలిచిపోయారు. ప్రతి భారతీయుడు అతని మాదిరిగా తీసుకొని తోటి మనుషులకు సేవ, ప్రేమా, క్షమాగుణం కలిగిన వారుగా ఉండాలన్నారు. హాజరైన పాస్టర్లందరి తో కలసి రాయదుర్గం నియోజకవర్గం క్రైస్తవులందరికీ ప్రజలందరికీ భారతీయ క్రైస్తవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజలందరూకూడాసుఖసంతోషాలతోశాంతి సమాధానాలతో వర్ధిల్లాలనిప్రార్థిం చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పాస్టర్ లు పాల్గొన్నారు.

# అనంత వ్యవసాయ మార్కెట్ యార్డుపై ఏసిబి దాడులు



- లుంగీ, టవళ్లతో రైతుల మాదిరి వెళ్లి పసిగట్టిన ఏసిబి అధికారులు
- అవినీతి అక్రమాలకు పాల్పడిన మార్కెట్ యార్డు కార్యదర్శితో పాటు ఐదు మంది ఉద్యోగులపై వేటు

**అనంతపురం జులై 03 మనం న్యూస్ ప్రతినిధి:** లుంగీ,టవల్,పాత చొక్కాతో అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లోకి ముగ్గురు వెళ్లి అక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలను కనుగొన్నారు. కొద్దిసేపటికే వచ్చింది ఏసీబీ అధికారులని సిబ్బందికి తెలిసిపోయింది. గురువారం జరిగిన ఈ సంఘటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డు లో జరిగిన అవినీతి అక్రమాలకు గత మార్కెట్ యార్డ్ చైర్మన్ బాద్యుడని గుర్తించి అతడిపై చర్యలకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే ప్రస్తుతం నలుగురు ఉద్యోగులపై వేటుకు రంగం సిద్ధం చేశారు. వారిపై శాఖా పరమైన చర్య లకు సంబంధిత ఉన్నత అధికారులకు సిఫారసు చేశారు.అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రతి ఆదివారం గొర్రెలు, ఎద్దుల సంత జరుగుతుంది. వాటి కొనుగోలు కోసం ఎటువంటి ఎద్దులు, గొర్రెలు బాగుంటాయో రైతులను అడుగుతున్నట్లుగా అలాగే మార్కెట్ యార్డులో మామూళ్లు ఇవ్వనిదే ఏ పని జరుగదని, గొర్రెలు, ఎద్దుల కొనుగోళ్లలో భారీగా ముడుపులు తీసుకుం టున్నారన్న విషయాలు తెలుసుకున్నారు. వారి విచారణ గమనించిన యార్డు సిబ్బంది వారిని ఏ.సి.బి. అధికారులుగా కనుగొని హడలిపో యారు. దీనితో ఏ.సి.బి అధికారులు కార్యాల యంలోకి వెళ్లి రికార్డులు తనిఖీ చేశారు.అవినీతి అక్రమాలు జరిగినట్లు గుర్తించారు.రాజకీయ నాయకుల అండదండలతో అవినీతి, అక్రమాలకు పాల్పడిన మార్కెట్ యార్డు సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి వై. రామమోహన్ రెడ్డి, సూపర్ వైజర్ కె. నాగేంద్ర, అసిస్టెంట్ సూపర్వైజర్ సి. ఎస్. కేశవ్ కుమార్, జూనియర్ మార్కెట్ సూపర్వైజర్ ఇ. సుశీల, గ్రేడర్ బి. వేణుగోపాల్ లపై శాఖపరమైన చర్యలకు ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

# గొల్లపురం గ్రామంలో స్వర్గీయ సతీష్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం



**హిందూపురం జూలై 03 (మనం న్యూస్) :** హిందూపురం రూరల్ గొల్లాపురం గ్రామంలో వైసిపి నాయకుల ఆధ్వర్యంలో వైసిపి పార్టీకి చెందిన స్వర్గీయ సతీష్ ప్రథమ వర్ధంతి వేడుకలు నిర్వహించారు,ఈ సందర్భంగా వైసిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో స్వర్గీయ సతీష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అమర్ రహే సతీష్,అమర్ రహే సతీష్ అనే నినాదాలు చేశారు, స్వర్గీయ సతీష్ జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, స్వర్గీయ సతీష్ వైసీపీలోఎంతో చురుగ్గా ఉంటూ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని అలాంటి వ్యక్తి మృతి చెందడం ఇటు కుటుంబ సభ్యులకి అటు పార్టీకి తీరనిలోటని అయినా ఆయన కుటుంబానికి పార్టీ అండదండగా ఉంటుందని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని వైసిపి నాయ కులుపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవరాజ్. వై సిపి సీనియర్ నాయకుడు తిప్పే రుద్రయ్య, ఉప సర్పంచ్ శివకుమార్, నాయ కులురంగనాథ్, శ్రీని వాసులు, గోపాల్, బాలప్ప ,శివ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు నుండి మంచి స్పందన వస్తోంది



## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, జులై 03 మనం న్యూస్ ప్రతినిధి:** భారత రాజ్యాంగం ఏమి చెప్పిందో దాన్ని నూటికి నూరు శాతం ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా రెండవ రోజైన గురువారం ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొని, ఇంటింటికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మంత్రి వివరించారు. ప్రజల సమస్యలు వింటూ వారు అందజేసిన అర్జీలను స్వీకరిస్తూ సమస్యల పరిష్కారానికి సంబందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ విలేకర్లతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వము 95 కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆపేసి ఉంటే తమ కూటమి ప్రభుత్వం రూ.13 వేల కోట్లతో 70 పథకాలను పునర్దించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగాఉండగాగాడిలో పెట్టడం జరిగింద న్నారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రశాంతత, అభివృద్ధికి భరోసానిస్తుంటే, జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో రాష్ట్రంలో ఆరాచకాన్ని, అశాంతతను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా అప్రమత్తంగా ఉండి ఇలాంటి ఆలోచన దోరణులను ఖండించాలన్నారు. అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టడమే కాక తాము ఎన్నికల ముందుఏమైతే హామీలు ఇచ్చామో వాటిని అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికేఅన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడమే కాక,దీపం పథకం ప్రారంభించామన్నారు., మూడు వేలు ఉన్న పెన్షన్ ను నాలుగు వేలకు పెంచడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వ కాలంలో పింఛన్ రూ.1000 పెంచితే, తమ కూటమి ప్రభుత్వం ఒక్కే సారి రూ.4 వేలకు పెంచిందని తెలిపారు. అలాగే గత ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో 45 లక్షల మంది విద్యార్థులకు రు.5 వేల కోట్లు ఖర్చు చేస్తే, తమ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు పదివేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమం అంది స్తున్నా మన్నారు. దాంతోపాటుఅభివృద్ధి,ఉద్యోగఉపాధి అవకాశాలనుకూడాకల్పిస్తున్నామని తెలిపారు. కాగామోపిడి గ్రామానికి సుపారిపా లనతో చేరుకున్న మంత్రికి గ్రామస్థులుఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్, జిల్లా, మండల స్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# యాదవులు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులకు ఘన సన్మానం



**రొళ్ల,జులై 03,మనంన్యూస్:** రొళ్ల మండలం హెుట్టెబెట్ట గొల్లహట్టి గ్రామంలో యాదవులు ఆధ్వర్యంలో గురువారంతెలుగుదేశం పార్టీ రొళ్ల మండల కన్వీనర్ గా నూతనంగా ఎన్నికైన యాదవ వర్గంనకు చెందిన జీకే ఈరన్నకు యాదవ సోదరులు గొర్రెపిల్లను బహుకరించి, తల పాగాపెట్టి శాలువా కప్పి,పూలహార%శీ% వేసి ఘనంగా సన్మానించారు. అదేవిదంగా రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్ప,మాజీ మండల కన్వీనర్ దాసిరెడ్డి, క్లస్టర్ కో కన్వీనర్ మారుతి,నాయకులు రవికుమార్ తదితరులకు శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి,టిడిపి శ్రేణులు,యాదవ కుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఏపీ నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నివాసులు

**అనంతపురం, జులై 3 మనంన్యూస్:** విజయవాడ తాడేపల్లి లోని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నివాసంలో ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు, మాజీ చైర్మన్ లతో పాటు అనంతపురం అర్బన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగాకలిశారు. అనంతపురంజిల్లాఅధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో వైసిపి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్‌రెడ్డినిముఖ్యమంత్రిచేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామని.. తమకు రాజకీయంగాఅన్నివిధాలుగాఅండగానిలుస్తున్నఅనంతవెంకట్రామిరెడ్డి, వైయస్‌జగన్మోహన్‌రెడ్డిలకుజీవితాంతంరుణపడి ఉంటామని శ్రీనివాసులు అన్నారు.



# హరహర వీరమల్లు సెల్లాయిడ్ సెన్సేషన్



- అభిమానుల్లో రెట్టింపు ఉత్సాహం నింపిన థ్రియేటికల్ ట్రైలర్
- జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్, అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్

**అనంతపురం, జులై 3 మనంన్యూస్:** హర హర వీరమల్లు సినిమా సెల్లాయిడ్ సెన్సేషన్ గా నిలుస్తుందనేందుకు థ్రియేటికల్ ట్రైలర్ ప్రభల నిదర్శనమని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసివరుణ్‌అన్నారు. గురువారం అనంతపురం వి మెగా స్క్రీన్ లో హరహర వీరమల్లు థ్రియేటికల్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అభిమానుల కోలాహలంతో వి మెగా స్క్రీన్ ప్రాంగణం కిక్కిరిసింది. అభిమానుల లీలలు కేకలు జేజేల నడుమ విడుదలైన ట్రైలర్ ఉగ్రూతలూగించింది. బాక్స్ ఆఫీస్ పులులను వేటాడే బెబ్బులి పవన్ కళ్యాణ్ అని వరుణ్ అన్నారు. అనంతరం అభిమానుల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు తీసి వరుణ్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు అమితాసక్తి చూపారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ వరుణ్ పవన్ కళ్యాణ్ అభిమానులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గం ఇంచార్జ్ లు మంజునాథ్, సాకే పవన్ కుమార్, వాసిగిరి మణికంఠ, శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీపతి, నగర ఉపాధ్యక్షులు గ్రంధిదివాకర్,జిల్లా కార్యదర్శి సంజీవ రాయుడు, అవుకు విజయకుమార్,నగర ప్రధాన కార్యదర్శి హుస్సేన్, నగర కార్యదర్శి సంపత్, పార్టీ నేతలు, మెగా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం సత్తా చాటాలి : గ్రామ స్థాయి నుండి వైసిపిని బలోపేతం చేయాలి

– దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్సీ సెల్ ముందుండాలి – ఈనెల 15 నుంచి ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించండి – వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు



**అనంతపురం, జూలై 03 మనం న్యూస్ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం సత్తా చాటాలని, ఇందుకు గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని, ముఖ్యంగా కూటమి ప్రభుత్వంపై సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు అధ్యక్షతన ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత సామాజిక వర్గంపై దాడులు అధికమయ్యాయని అన్నారు. పార్టీలో ఎవరికైనా విభేధాలు ఉంటే పక్కన పెట్టి క్షేత్రస్థాయి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళితులకు పెద్దపీట వేశారన్నారు. దళిత మహిళను హెూంమంత్రిని చేశారని గుర్తు చేశారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీల సంక్షేమం కోసం ఏకంగా రూ.70 వేల కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. దేశ చరిత్రలో దళితులను అక్కున చేర్చుకున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డియేనని కొనియాడారు. వైఎస్.జగన్ పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారన్నారు. డిబీటీ, నాన్ డీబీటీ కింద ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. దళితులను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేశామన్నారు. రాజకీయ, సామాజిక న్యాయం చేశామని తెలిపారు. పేదల పిల్లలు కూడా ఉన్నత చదువులు అభ్యసించేలా చేశామన్నారు. పోటీ ప్రపంచంలో రాణించేలా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెడితే అప్పటి ప్రతిపక్ష నేతలు వ్యతికించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం పరితపించిన నాయకుడు వైఎస్. జగన్ మోహన్ రెడ్డియని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా విజయవాడలో 205 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులుఅధికమయ్యాయన్నారు. కనుక అందరూ కలిసి కట్టుగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్సీ విభాగం ముందుండాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దళితులు, గిరిజనులు, పట్టుకొమ్మలని అన్నారు. దళితుల సమస్యలపైనే కాకుండా గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలను కూడా వెలుగులోకి తీసుకురావాలన్నారు. రానున్న రోజుల్లో మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ సెల్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మరో ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని, ఆ ఎన్నికల్లో వైసీపీ సత్తా ఏమిటో చూపించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయకుండా చేయడం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలపై దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన తెలిపారు. దళితుల్లో నాయకత్వం లేకుండా చూడాలన్న కుట్ర జరుగుతోందని, అందులో భాగంగానే మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. ఇలాంటితరుణంలోప్రతిఒక్కరూవ్యూహాత్మకంగా ముందుకు సాగాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈనెల 15వ నుంచి గ్రామగ్రామానికి వెళ్లి ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలను వివరించాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు